# تعريف السنة

# సున్నత్ నిర్వచనం

## 2వ అంశం: నిఘంటువు ప్రకారం సున్నత్ అర్థం, విధానం లేక మార్గం (అది మంచిదైనా సరే చెడ్డదైనా సరే)

**عَنْ أَبِي جُحَيْفَةَ قَالَ قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ سَنَّ سُنَّةً حَسَنَةً فَعُمِلَ بِهَا بَعْدَهُ كَانَ لَهُ أَجْرُهُ وَمِثْلُ أُجُورِهِمْ مِنْ غَيْرِ أَنْ يَنْقُصَ مِنْ أُجُورِهِمْ شَيْئًا وَمَنْ سَنَّ سُنَّةً سَيِّئَةً فَعُمِلَ بِهَا بَعْدَهُ كَانَ عَلَيْهِ وِزْرُهُ وَمِثْلُ أَوْزَارِهِمْ مِنْ غَيْرِ أَنْ يَنْقُصَ مِنْ أَوْزَارِهِمْ شَيْئًا**(رواه ابن ماجة صحيح سنن ابن ماجة للألباني:182)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూహుజైఫా (ర.అ) వివరించారు. "ఎవరయినా ఒక మంచి విధానాన్ని ప్రవేశపెట్టగా, తరువాత దాని ప్రకారం ఆచరణ మొదలవగా, ఆ విధానాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తికి అతని ఆచరణకు గాను పుణ్యం లభిస్తుంది. ఆ మంచి విధానాన్ని కొనసాగించే ఇతరుల పుణ్యఫలం కూడా మూల పురుషునికి ప్రాప్తిస్తుంది. కాగా: ఈ విధానాన్ని అవలంభించే వారి పుణ్యఫలంలో ఎలాంటి కోతా విధించబడదు. మరెవరయినా ఒక చెడు ప్రక్రియకు పునాది వేయగా అతని తదనంతరం కూడా అది అమలులో ఉంటే ఆ వ్యక్తికి అతని దుష్కర్మకు గాను దుష్ఫలితం లభిస్తూ ఉంటుంది. అంతేకాదు, ఆ చెడు ప్రక్రియను అవలంబించిన వారి దుష్ఫలితం కూడా దాని మూలపురుషుని నెత్తిన వేయబడుతుంది. మరయితే ఆ చెడు విధానాన్ని అనుసరించేవారి దుష్ఫలితంలో ఎలాంటి తగ్గింపు కూడా జరగదు."[1] దీనిని ఇబ్నె మాజ ఉల్లేఖించారు.

## 3వ అంశం: షరీయత్ పరిభాషలో 'సున్నత్' అంటే భావం దైవప్రవక్త (సఅసం) విధానం.

**عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَمَنْ رَغِبَ عَنْ سُنَّتِي فَلَيْسَ مِنِّي**(رواه البخاري كتاب النكاح باب الترغيب في النكاح)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అనస్ (ర.అ) చెప్పారు. " నా విధానాన్ని అనుసరించటం పట్ల విముఖత చూపినవాడు నా వాడు కాదు."[2] దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

---

1. సుననె ఇబ్నెమాజ-లిల్ అల్ బానీ (మొదటి భాగం. హ.నెం.172)
2. కితాబున్ని-బాబుత్తర్‌ఘీబి ఫిన్నికాహ్.

teluguislam.net



عَنْ طَلْحَةَ بْنِ عَبْدِ اللّٰهِ بْنِ عَوْفٍ قَالَ صَلَّيْتُ خَلْفَ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللّٰهُ عَنْهُمَا عَلَى جَنَازَةٍ فَقَرَأَ بِفَاتِحَةِ الْكِتَابِ قَالَ لِيَعْلَمُوا أَنَّهَا سُنَّةٌ (رواه البخاري كتاب الجنائز)

హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఔఫ్ (ర.అ) ఇలా అంటున్నారు. నేను హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర.అ) వెనుక నమాజె జనాజా (అంత్యక్రియల నమాజ్) చేశాను. ఆ సందర్భంగా ఆయన (నమాజులో) ఫాతిహా సూరా పఠించారు. పైగా ఆయన ఇలా పలికారు- " ఇది దైవప్రవక్త (సఅసం) గారి విధానం అని ప్రజలు తెలుసుకోవడానికే (నేనిలా పఠించాను.)[1] దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

## 4వ అంశం: సున్నత్‌లో మూడు రకాలున్నాయి.

1) సున్నతె ఖౌలి (దైవప్రవక్త - స - పలుకు).

2) సున్నతె ఫేలీ (దైవప్రవక్త - స - ఆచరణ).

3) సున్నతె తఖ్‌రీరి (దైవప్రవక్త - స - ధృవీకరణ).

## 5వ అంశం: దైవప్రవక్త (సఅసం) నోట వెలువడిన విషయం 'సున్నతె ఖౌలీ' అవుతుంది. ఉదాహరణకు:

عَنْ حُذَيْفَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: إِنَّ الشَّيْطَانَ يَسْتَحِلُّ الطَّعَامَ أَنْ لَا يُذْكَرَ اسْمُ اللّٰهِ عَلَيْهِ (رواه مسلم كتاب الأطعمة

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ హుజైఫా (ర.అ) చెప్పారు. "భోజనం చేసే ముందు 'బిస్మిల్లాహ్' గనక పలకకపోతే షైతాన్ ఆ భోజనాన్ని తన కొరకు హలాల్ (సమ్మతం) చేసేసుకుంటాడు"[2] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

## 6వ అంశం : దైవప్రవక్త (సఅసం) ఆచరించిన దానిని 'సున్నతె ఫేలీ' అంటారు. దీని ఉదాహరణ ఇది

عَنِ النُّعْمَانِ بْنِ بَشِيرٍ قَالَ كَانَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يُسَوِّي صُفُوفَنَا إِذَا قُمْنَا لِلصَّلَاةِ فَإِذَا اسْتَوَيْنَا كَبَّرَ (رواه أبوداود صحيح سنن ابي داود للألباني رقم الحديث619)

హజ్రత్ నూమాన్ బిన్ బషీర్ (ర.అ) ఇలా వివరించారు. " మేము (సామూహిక) నమాజ్‌కై నిలబడినపుడు దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మా పంక్తులను

1. కితాబుల్ జనాయజ్
2. కితాబుల్ అత్‌యిమ

సరిచేసేవారు. మేము సరిగ్గా నిలబడిన తరువాత 'అల్లాహు అక్బర్' అంటూ నమాజ్‌ను మొదలెట్టేవారు"[1] (అబూదావూద్-665, సహీహ్)

**7వ అంశం: దైవప్రవక్త (స) సమక్షంలో చేయబడిన ఏదైనా పనిని చూచి ఆయన(స) మౌనం వహించినా, ఇష్టాన్ని వ్యక్తపరచినా అది 'సున్నతె తఖ్‌రీరీ' గా పరిగణించబడుతుంది. దీని దృష్టాంతం ఇది:**

**عَنْ قَيْسِ بْنِ عَمْرٍو قَالَ رَأَى رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ رَجُلًا يُصَلِّي بَعْدَ صَلَاةِ الصُّبْحِ رَكْعَتَيْنِ فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ صَلَاةُ الصُّبْحِ رَكْعَتَانِ فَقَالَ الرَّجُلُ إِنِّي لَمْ أَكُنْ صَلَّيْتُ الرَّكْعَتَيْنِ اللَّتَيْنِ قَبْلَهُمَا فَصَلَّيْتُهُمَا الْآنَ فَسَكَتَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ (رواه أبوداود صحيح سنن ابي داؤد للألباني رقم الحديث 1128)**

హజ్రత్ ఖైస్ బిన్ అమ్ర్ (ర.అ) ఇలా వివరించారు: ఫజ్ర్ నమాజ్ అనంతరం ఒక వ్యక్తి రెండు రకాతుల నమాజ్ చేయటం చూచి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) "ఫజ్ర్ నమాజ్‌లోని రకాతులు రెండే కదా!" అన్నారు. దీనికా వ్యక్తి సమాధానమిస్తూ, 'నేను ఫజ్ర్ నమాజ్‌కు ముందు చేయవలసిన రెండు రకాతుల (సున్నత్) నమాజు చేయలేదు. కాబట్టి ఇప్పుడు నెరవేర్చాను' అని అన్నాడు. ఈ సమాధానం విని దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) నిశబ్దంగా ఉండిపోయారు.[2] (అంటే ఈ మేరకు అనుమతి ఇచ్చారు).

(అబూదావూద్, 1268 సహీహ్)

(గమనిక: సున్నత్‌లోని మూడు రకాలు కూడా ఒకే స్థాయికి చెందినవి. షరీయత్‌లో ఇవి మూడు కూడా ప్రమాణబద్ధమైనవి).

1. సహీహ్ సుననె అబూదావూద్ - లిల్ అల్ - బానీ (మొదటి భాగం-612)
2. సహీహ్ సుననె అబూదావూద్ - లిల్ అల్ - బానీ (మొదటి భాగం-1128)